# సురేందర్‌కు పలు గ్రామాల ప్రజల మద్దతు

## ఏకగ్రీవ తీర్మాన పత్రాలను ఎమ్మెల్యేకు అందజేసిన ప్రజలు, యువకులు


జాజాలకు మద్దతు తెలుపుతున్న ఉత్తునూర్ గ్రామ వృద్ధులు


సురేందర్‌కు మద్దతు తెలుపుతున్న బ్రాహ్మణపల్లి గౌడ సంఘం నాయకులు

సదాశివనగర్, నవంబర్ 2: ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా జాజాల సురేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి, లింగంపల్లి, ఉత్తునూర్, రామారెడ్డి మండలంలోని వడ్డెర కాలనీవాసులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇందుకు సంబంధించిన తీర్మాన ప్రతులను ఎమ్మెల్యే సురేందర్‌కు అందజేశారు. మండలంలోని మర్కల్ శివారులో ఉన్న అశోక్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అడ్లూర్ ఎల్లారెడ్డి, ఉత్తునూర్ వృద్ధుల సంఘం, లింగంపల్లి గ్రామస్తులు, రామారెడ్డి వడ్డెర సంఘం ప్రతినిధులు తమ తీర్మాన పత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా కృషిచేసిన ఎమ్మెల్యే సురేందర్ వెంటే తాము ఉంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ నాయక్, జడ్పీటీసీ నర్సింహులు, సర్పంచులు పైడి జానకీ జనార్దన్, బద్దం శ్రీనివాస్ రెడ్డి, గుండెల్లి సాయిలు, ఎంపీటీసీ రాంచందర్ రావు తదితరులు పాల్గొన్నారు. రామారెడ్డి వడ్డెర సంఘం అధ్యక్షుడు బోదాసు బాలయ్య, రాములు, రమేశ్, వెంకట్‌రాజయ్య, శ్రీనివాస్, పెద్ద రాజయ్య, నర్సయ్య, బంగ్ల శ్రీనివాస్, పిట్ల గంగరాజం, నడ్పి రాజయ్య, ఎల్లయ్య, గణపతి, అంజవ్వ, బాల్‌రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### బ్రాహ్మణపల్లి గౌడ సంఘం..

తాడ్వాయి, నవంబర్ 2: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు జాజాల సురేందర్‌కు తమ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు వారు ఎమ్మెల్యే సురేందర్‌ను గురువారం కలిసినట్లు బీఆర్ఎస్ బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు పేదలకు ఎంతో మేలు చేస్తున్నాయని గౌడ సంఘం సభ్యులు అన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు అంజాగౌడ్, కిష్టాగౌడ్, రాజాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు ధర్మారెడ్డి, రాజయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో పలువురి చేరిక


ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన లింగంపల్లి గ్రామస్తులు

సదాశివనగర్, నవంబర్ 2: మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన 55 మంది గ్రామస్తులు ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు, ఉప సర్పంచ్ దామోదర్ రావు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుధాకర్ రావు, మండల నాయకుడు చిన్నబీర మోహన్ రావు, రైతుబంధు సమితి బాధ్యుడు గంగారెడ్డి, నాయకులు గుండెల్లి సాయిలు, ఎడ్ల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

***యూత్ కాంగ్రెస్ రామారెడ్డి మండల అధ్యక్షుడు..***

రామారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతకుంట కిషన్.. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సదాశివనగర్ మండలంలోని మర్కల్ అశోక్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో కిషన్‌కు ఎమ్మెల్యే సురేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల పరిషత్ కో– ఆప్షన్ సభ్యుడు హబీబ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భానూరి నర్సారెడ్డి, రాష్ట్ర గిరిజన నాయకుడు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


రామారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్


రామారెడ్డి మండలం గోకుల్ తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## జోరుగా ప్రచారం

నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 2: ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా జాజాల సురేందర్‌ను గెలిపించాలని కోరుతూ నియోజకవర్గ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సదాశివనగర్, ఎల్లారెడ్డి, గాంధారి, రామారెడ్డి, తాడ్వాయి మండలాల్లో గురువారం ప్రచారం కొనసాగింది. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని వారు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.


తాడ్వాయి మండలం దేమికలాన్‌లో..


ఎల్లారెడ్డి మండలం బాణాపూర్ తండాలో..


గాంధారి మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచార ర్యాలీ


ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామంలో..

నామినేషన్ దాఖలు చేసేందుకు

# ఐదుగురికి మాత్రమే అనుమతి

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రభాకర్



వివరాలు వెల్లడిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి

ఎల్లారెడ్డి, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థి నామినేషన్ వేసేందుకు కేవలం ఐదుగురితో కలిసి మాత్రమే కార్యాలయంలోకి రావడానికి అనుమతి ఉంటుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నామినేషన్ వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ కేంద్రానికి వంద మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఎవరి వాహనం అయినా వంద మీటర్ల దూరంలోనే నిలిపివేయాలని సూచించారు. నామినేషన్ వేసేందుకు అభ్యర్థి వస్తే ఐదుగురికి, అభ్యర్థి రాకపోతే నలుగురు మాత్రమే కార్యాలయం లోనికి రావాలని సూచించారు. నామినేషన్లు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే స్వీకరిస్తామని చెప్పారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.

### అనుమతిలోనే గోడలపై రాయాలి

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 2: ఎన్నికల ప్రచారానికి సంబంధించిన వాల్‌రైటింగ్‌లను ఇంటి యజమాని అనుమతితోనే రాయాలని ఎంపీవో అతినారపు ప్రకాశ్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ఆయా గ్రామాల్లో ఎన్నికల్లో పాల్గొనే పార్టీలు ఇంటి యజమాని అనుమతి తీసుకొని పార్టీ గుర్తులు, పేర్లు రాసుకోవచ్చని తెలిపారు. ఇండ్లపై ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేసుకునే వీలు ఉందన్నారు. యజమాని అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేయడం, వాల్ పెయింటింగ్ రాయడం చేస్తే యజమాని ఫిర్యాదు మేరకు ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయా పార్టీల నాయకులు ఇంటి యజమానుల వద్ద తీసుకున్న అనుమతి పత్రాలను స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శులకు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు.

### బస్సులను అపాలని ఆర్టీసీ అధికారులకు వినతి


ఆర్టీసీ అధికారిణికి వినతిపత్రం అందజేస్తున్న క్రిష్ణాజివాడి సర్పంచ్ భూషణం

తాడ్వాయి, నవంబర్ 2: మండలంలోని క్రిష్ణాజివాడి గ్రామ బస్టాప్‌లో ఆర్టీసీ బస్సులను ఆపాలని కోరుతూ అర్టీసీ అధికారులకు గురువారం వినతి పత్రం అందజేశామని ఆ గ్రామ సర్పంచ్ భూషణం తెలిపారు. గ్రామం నుంచి కామరెడ్డిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల్లో చదువుకోవడానికి విద్యార్థులు వెళ్తున్నారని అన్నారు. ఉదయం వేళలో బస్సులను గ్రామ స్టేజీ వద్ద ఆపకపోవడంతో విద్యార్థులు సమయానికి విద్యాసంస్థలకు చేరుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి ఉదయం వేళ బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.

### కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం రమేశ్

గాంధారి, నవంబర్ 2: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ డీపీఎం రమేశ్ అన్నారు. మండలంలోని కరక్‌వాడి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహిళా సంఘాల సభ్యులతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యాన్ని ఆరబెట్టి తూకం వేయించాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం గంగరాజు, సీసీ భూమయ్య, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.